# ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ,
# పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు

## జాతీయ దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా దివ్యాంగులకు స్వయం ఉపాధికై ఋణాలు

భారత ప్రభుత్వ అధీనములోని జాతీయ దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ పథకము క్రింద ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ ద్వారా పశ్చిమ గోదావరి జిల్లా లోని శారీరక, మానసిక, బధిర, అంధులైన దివ్యాంగులకు బ్యాంకులతో సంబంధము లేకుండా స్వల్పవడ్డీతో నేరుగా **లక్ష రూపాయల** వరకు స్వయం ఉపాధి ఋణాలు పొందుటకు ఇంత వరకూ ప్రభుత్వ పథకము ద్వారా సంబంధిత ప్రభుత్వ సంస్థల నుండి సబ్సిడీ ఋణములు పొందని 40% వైకల్యము కలిగిన, వయస్సు 18 నుండి 60 సంవత్సరములు కలిగిన దివ్యాంగులు నవంబర్ 3లోగా ధరఖాస్తు చేసుకోగలరు. పశ్చిమ గోదావరి జిల్లాకు 50 యూనిట్లకు గాను రు.50 లక్షలు కేటాయించబడినది.

జాతీయ దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా స్వయం ఉపాధి పథకము క్రింద ఋణములు పొందగోరు అభ్యర్థులు జత చేయవలసిన ధ్రువీకరణ పత్రములు మరియు నియమ నిబంధనలు :

(1) నిర్ణీత ధరఖాస్తు
(2) యూనిట్ సంబంధించిన ప్రాజెక్ట్ ప్రతిపాదన జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల శాఖ, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వారిచే ఆమోదము పొందిన పత్రము.
(3) సదరం ధ్రువీకరణ పత్రము
(4) కులము, నివాస ధ్రువీకరణ పత్రము, ఆదాయము (లేదా) రేషన్ కార్డు, పాన్ కార్డు
(5) వికలాంగత్వముతో కూడిన రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు.
*(6) ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల జమానతు మరియు వారి సర్వీసు కాలము 8 నుండి 10 సంవత్సరములు ఉండవలెను లేదా ధరఖాస్తుదారు ఇల్లు / పొలము తనఖా లేదా బ్యాంక్ గ్యారెంటీ యివ్వవలెను.*
(7) ఏ ఇతర బ్యాంకుల నుండి గాని సంస్థల నుండి గాని బకాయి లేదని అఫిడవిట్ సమర్పించవలెను.
(8) పోస్టు డేటెడ్ చెక్కులు, ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టంలో అండర్ టేకింగ్ యివ్వవలెను. (ఎంపిక కాబడిన వారు)
(9) ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి నో-అబ్జక్షన్-సర్టిఫికెట్ సమర్పించ వలెను.
(10) గతంలో ప్రభుత్వ సంస్థల నుండి స్వయం ఉపాధి సబ్సిడీ పొందని వారు మాత్రమే అర్హులు.

పూర్తి చేయబడిన దరఖాస్తులు ది.03-11-2018 తేదీలోగా పైన ఉదాహరించిన ధ్రువపత్రముల నకళ్ళు రెండు ప్రతులు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వారికి సమర్పించవలసిందిగా కోరబడుచున్నది.

**గమనిక :- జిల్లా స్థాయి కమిటీ ద్వారా ఎంపిక చేయబడిన అభ్యర్థులు జాతీయ దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ ధరఖాస్తులో డాక్యుమెంటేషన్ చేయవలసి ఉంటుంది.**

(signature) 15/10/18

**జిల్లా మేనేజర్,**
**పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.**

(signature) 15/10/2018

# జాతీయ దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా ఋణము కొరకు

## అభ్యర్థి బయోడేటా

| | | | |
|---|---|---|---|
| 1 | అభ్యర్థి పేరు | : | |
| 2 | ఆధార్ కార్డు నెంబరు | : | |
| 3 | అభ్యర్థి చిరునామా | : | |
| 4 | అభ్యర్థి మొబైల్ నెంబర్ | : | |
| 5 | తండ్రి / భర్త పేరు | : | |
| 6 | వికలాంగత్వము మరియు శాతం (సదరం ధృవీకరణ కాపీ) | : | |
| 7 | సంవత్సర ఆదాయము | : | |
| 8 | పుట్టిన తేది (సర్టిఫికేట్) | : | |
| 9 | విద్యార్హతలు మరియు టెక్నికల్ కు సంబంధించి ప్రాజెక్ట్ / యూనిట్ | : | |
| 10 | కులం : SC / BC / OC/ OBC/ Minority, ఇతరులు | : | |
| 11 | యూనిట్ పేరు మరియు దానికి సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్ట్స్ వివరములు | : | |
| 12 | యూనిట్ నెలకొల్పబోయే ప్రదేశము (చిరునామా) | : | |
| 13 | యూనిట్ నకు కావలసిన ఋణము | : | |
| 14 | జమానతు వివరములు : | | |
| | (i) జమానతు యివ్వవలసిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగస్తుల పేర్లు, ఉద్యోగ వివరాలు, పనిచేయు చున్న కార్యాలయము వివరములు | (1) | |
| | | (2) | |
| | (ii) ప్రభుత్వ ఉద్యోగి జమానతు లేని పక్షములో దరఖాస్తుదారు తనఖా పెట్ట బోయే ఇల్లు / పొలము మొదలగు వివరాలు | | |
| 15 | ఇతర వివరములు | | |

పైన పేర్కొన్న సమాచారము యదార్థమని, ఏ ఇతర బ్యాంకులకు గాని సంస్థలకు గాని బకాయి చెల్లించ వలసినది లేదని ఇది వరలో ప్రభుత్వ సంస్థల నుండి స్వయం ఉపాధి నిమిత్తం ఎటువంటి సబ్సిడి పొందియుండ లేదని మరియు పైన ధృవీకరించిన వాటిలో ఏమైనా అసత్యము / అవాస్థవము అని తెలితే మీరు గైకొను చట్ట బద్ధమైన చర్యలకు నేను బాధ్యత వహిస్తానని ధ్రువీకరిస్తున్నాను.

దరఖాస్తుదారు సంతకం

గమనిక :- జిల్లా స్థాయి కమిటి ద్వారా ఎంపిక చేయబడిన అభ్యర్థులు జాతీయ దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ దరఖాస్తులో డాక్యుమెంటేషన్ చేయవలసి ఉంటుంది.